శ్రీ రాధాకృష్ణా ప్రొడక్షన్సు

ప్రతీకారం



నటీ నటులు

—o—

శోభన్‌బాబు — హరనాద్

చంద్రకళ — సంధ్యారాణి

రాజబాబు — విజయభాను

ధూళిపాళ — సునీత

ప్రభాకరరెడ్డి — విజయలక్ష్మి

భీమరాజు — అన్నపూర్ణమ్మ

పంచాద్రిస్వామి — విజయరాధిక

చిదంబరం — కోటేశ్వరరావు

కౌండిన్య — కె. వి॥ చలం

మరియు

డా॥ రమేష్ * సీతారామాచార్యులు * అర్జునరావు

రాజు * భాస్కరరావు * కైలాష్ * సురేన్‌బాబు

మురళి * మోహన్ * నారాయణ * రామకృష్ణ

సీతారామశాస్త్రి * వేణు * కె. కె. శర్మ

శానంకుమార్

సుధారాణి * మమత * నర్మద * జయ * విజయ

సాంకేతిక నిపుణులు

—o—

మాటలు - పాటలు	చెర్వు ఆంజనేయశాస్త్రి
సంగీతం	సత్యం
కళాదర్శకుడు	వి. రాజేంద్రకుమార్
ఛాయ	శ్రీకాంత్
కూర్పు	బాల్ జి. యాదవ్, యం. యం. విక్టర్
నృత్యాలు	రాజు - శేషు
మేకప్	రాజశేఖర్
దుస్తులు	బాబు
శిరోజాలంకరణ	తానాపురపు భాస్కరరావు
స్టంట్స్	బాబూ రమేష్
ప్రొడక్షన్ మేనేజర్	సి. హెచ్. నారాయణ
స్టిల్స్	మోహన్ బ్రదర్స్
పబ్లిసిటీ డిజైన్స్	రూప్‌కళ
పబ్లిసిటీ	జెమ్స్

కథ - స్క్రీన్‌ప్లే - దర్శకత్వం - నిర్మాత :

ఎం. నాగేశ్వరరావు

డిస్ట్రిబ్యూటర్లు :

ఆంధ్ర : **రాయల**

నైజాం : **ఉషా**

సీడెడ్ : **జయలక్ష్మి**

లీడ్ సైట్స్ : తూ॥గో॥ : సూర్యా ఫిలిం ఎంటర్ ప్రైజెస్

ప॥ గో॥ : శ్రీనివాస ఫిలిం ఎంటర్ ప్రైజెస్

వైజాగ్, శ్రీకాకుళం : ఎస్. ఎస్. మూర్తి

ప్రతీకారం కథా పరిచయం :

"నేను ఎం. ఏ. చదివాను. సమాజంలో ఒక ప్రత్యేకత సాధించాను. దేనికి ? ఈ సమాజం నా కుటుంబానికి చేసిన అన్యాయానికి తగిన ప్రతీకారం తీసుకోవాలని నా కుటుంబాన్ని నాశనం చేసిన వారందరిపై నా కక్ష సాధించాలని మాత్రమే!" అంది కోర్టులో, బోనులో నిలబడి మిస్ శాంత ఎం. ఏ.

శాంత వయసులోవున్న చిన్నది. విజ్ఞతగలదే! మంచీ, చెడూ తెలుసుకోగలమనస్సుగలదే! అయినా ఆమెలో ఆరని ద్వేషాన్ని అగ్నిపర్వతంలా రగులుకుంటూ పొగలు, సెగలు క్రక్కుతోంది. బడబాగ్ని బ్రద్దలుకాకతప్పదు. అందుకే ఆమె పగలు సభ్యసమాజంలో మిస్ శాంతా ఎం. ఏ.! సాంఘిక సేవిక సమాజ సేవనే పరమావధిగా తలపోసిన త్యాగధనురాలుగా తోచేది. కాని ఆమె రాత్రి సమయాలలో రాణి పేరులో తను సాధించదలచిన దానికి ఎదురులేని పన్నుగడలు పన్నుతుండేది! ఏమిటీవింత వైరుధ్యం యీమెలో! ఎందుకీ కక్ష - కార్పణ్యం? ఎవరిమీద యీమె కసి? ఏమిటామెలోవి మథనం? ఇది తెలిపే చక్కటి కథే ప్రతీకారం కథ!

మనసు విరిగితే మరి అతకదనిచెప్తారు పెద్దలు. అదే ఆమె పరిస్థితి. దానికే ఆమె లాయర్ ఆనంద్‌తో చేతులు కలిపింది. మోహన్‌మీద వలవిసిరింది. అమాయక రాధను అయోమయ స్థితికి తెచ్చింది. కంట్రాక్టర్ కాంతయ్యను కాజేసింది!

చివరకు స్త్రీ సహజమైన శాంతిదేవతగా కన్నుమూసింది ఈ శాంతా దేవి వింతకథనే మీరు వెండితెర కథగా చూడబోతున్నారు.

దేశ ప్రగతికి - ప్రశాంత జగతికి

యువజనులంతా ఏకంగావాలి,

బాపూ దివ్య సంస్మరణతో

నవజీవనాన్ని నెలకొల్ప గలగాలి!

జై హింద్

పాటలు

—౦—

1 వ పాట   పాడినవారు : జేసుదాసు, యస్. జానకి

సోహన్ – రాధ :

అతడు : స్టాప్, లుక్ – లవ్ లంగ్ గో
పరువముతో – పరుగిడకే
వంపు సొంపుల నడకలలో
హొయలున్నవిలే – లయలున్నవే...
ఆమె : చాలుభో – ఏ షోకిల్లా
నీ జోరూ తగ్గించూ
పోజులింక చాలించు
పోకిరి బావా – పోవోయి బావా...
అతడు : అందాలా చినదానా – ఆశలు రేపావే
మురిపాలా జవరాలా – ముసిముసి నవ్వేదే ?
ఈ వేళ యికరాదు – కాదని పరుగిడకే ...॥స్టాప్॥
ఆమె : మగవాడా, మొనగాడా, తెలిసె నీ బాధా
ప్రేమించే తీరేదో, పాఠం నేర్పాలా ?
బాగుంది నీ వరస, నలుగురు నవ్వేరూ ... ॥చాలు॥

2 వ పాట   పాడినవారు : బాలసుబ్రమణ్యం

ప్రబోధగీతం :

ఇది నీదేశం – ఇది నీకోసం
ఇదే మహాత్ముల సందేశం
ఇదే యువకులకు ఆదేశం
త్యాగధనులు వెలుగొందిన దేశం
రుధిర జ్వాలలే రేగిన దేశం
మారణహోమం – మాయాలంటూ
శాంతి గీతమే పాడిన దేశం –   ॥ఇది॥
దురాచార సంకెళ్లు ఛేదించి, వెలిగె వీరేశలింగం
మట్టికాదు దేశం మానవులని పాడె గురజాడ కంఠం

ఆంధ్ర పౌరుషం – అగ్నిగోళమని
ఘర్జించెను మన ఆంధ్ర కేసరీ! ॥ఇది॥

దున్నేవానికే భూమి హక్కనీ
రైతులేక రాజ్యమ్మే లేదనీ
పల్లెప్రగతి – భారతి వెలుగనీ
పలికినాడు మన రైతులరంగా – ॥ఇది॥

తన రామదండులో దొరల నెదిరించాడు
తన వాక్కులో విప్లవజ్వాల రేపాడు
ఆంధ్రరాష్ట్రానికై కలలుగన్నాడు
కలలోనే తాను కన్నుమూశాడు
ఆంధ్రరత్నా – నీకు జోహార్
అమరవీరా నీకు జోహార్ – ॥ఇది॥

ఖడ్గతిక్కనా, కవి తిక్కన్నల
కవిని తరించినది యీ సీమా
కవి కోకిలలూ ఘన ఏ. సీ. లతో
పరవశించినా సింహపురమ్మిది – ॥ఇది॥

తనజాతి ఏకమై నిలవాలని
తనవారికొక రాష్ట్ర మివ్వాలనీ
ప్రాయోపవేశాన ప్రాణమర్పించీ
ఆత్మాహుతిని జేసె శ్రీరాములు
అమరజీవీ – నీకు జోహార్
ఆంధ్రవీరా – నీకు జోహార్ – ॥ఇది॥

మన నాయకుల మహోపదేశం
మరువకండి మీరు
శాంతీ, సహనం, సమతాభావం
పెంచుకోండి మీరు
నేటి యువకులే భావినేతలై
జాతి గౌరవం నిలపండి – ॥ఇది॥

3 వ పాట   పాడినవారు : యస్. పి. బాలసుబ్రహ్మణ్యం

మోహన - రాధ :

నారీ - రసమాధురీ - లహరీ
అనురాగ వల్లరి - ఆనంద ఝరి ... ॥నారీ॥

శరద్రాత్రిలో - చంద్రకాంతిలో
విరహములోనే - పరవశించగా
సుమశరుడే - సారించిన నారి
వాలుకనుల వయ్యారీ ... ॥నారీ॥

అందాలన్ని - విందులు సేయ
అందెల రవళీ - సందడి సేయ
వనమయూరిలా - నాట్యమాడగా
జగతి నిండె హాయీ ... ॥నారీ॥

4 వ పాట   పాడినవారు : యస్. పి. బాలసుబ్రహ్మణ్యం,
జయదేవ్, బెంగుళూరు లత

ఏకా - కాకాల ప్రేమగీతం :

సింతపూవంటి సిన్నారిరో
వింతగా కన్ను గీటిందిరో
నడకలో నాగురో
అందె ఘల్ ఘల్ - ఘల్ మందిరో
ఒళ్లు జిల్ జిల్ జిల్ మందిరో - గురూ ... ॥సింత॥

నీ ముఖంముందు చందమామ ఛీ !
నీ కళ్ళముందు చుక్కలన్ని ఛూ !
నీ బుగ్గలుంటె బూరె లెందుకే ?
నీ నవ్వులన్ని రవ్వదోసెలే

సలసలే – కలకలే
గుండెల్లో – గుబులు గున్నదే
వెన్నెల్లో – వేడిగున్నాదే
కన్నుల్లో కైపుచూడవే పిల్లా... ॥సిం తే॥

సొగసు నీదె సోగ్గాడా
వగలు నీవె వన్నెకాడా
యిద్దరూ మొనగాళ్లేరో
యుద్ధంలో గెలుచుకొండిరో
దువ్వరో – దూకరో
కత్తి ఝుణా – ఝుణా మోగాలిరో
నెత్తి ఫటా – ఫటా పేలాలిరో
వీరుడెవడో తేలాలిరో...

5 వ పాట పాడినవారు : యల్. ఆర్. ఈశ్వరి

శాంతాదేవి – ఆనందబాబు

నా చూపే పిలుపురా
ఆ పిలుపే కైపురా
కాదనక ఔననరా
నీలో – లో – దానరా – ॥నా చూపే॥

నీలో మధువే తాగనీ – తాగనీ
నాలో దాహం తీరనీ – తీరనీ
జాగేలా – మనజాలా
కౌగిట లాలించరా – ॥నా చూపే॥

నీ వడిలోనే వాలనీ – వాలనీ
విరసిన పూవై రాలనీ – రాలనీ
ఏ నాటికీ నీదానరా
ఈ జన్మకింతేనురా – ॥నా చూపే॥

— ౦ —

సహాయకులు

—...—

డైరెక్షన్ యస్. వి. రావు (శాంతి

ఎడిటింగ్ టి. వి. షణ్ముఖం, ఆర్. త్యాగరాజు

ఆర్ట్ డైరెక్షన్ దిలీప్, నాగేశ్వరరావు

కెమేరా కుమార్

మేకప్ బుజ్జి

కాస్ట్యూమ్స్ బాషా

హెయిర్ స్టయిల్స్ కోటేశ్వరరావు. తాతారావు

*

—: ప్లేబాక్ :—


ఘంటసాల .... యస్. పి. బాలసుబ్రహ్మణ్యం

జేసుదాస్ .... జయదేవ్

యస్. జానకి....యల్. ఆర్. ఈశ్వరి

బెంగుళూరు లత.

పాటల రికార్డింగ్ రీ-రికార్డింగ్	యస్. పి. రామనాథన్ (ఆర్. సి. ఎ. సౌండ్ సిస్టమ్)
పాటల రికార్డింగ్ అసిస్టెంట్స్	ఎన్. పాండురంగన్, వెంకటేశన్
డైలాగ్ రికార్డింగ్	మజీద్
సౌండ్ అసిస్టెంట్స్	వై. బి. శివకుమార్, బాలరాజు
కెమెరా అసిస్టెంట్	పి. విష్ణుమూర్తి
చీఫ్ ఎలక్ట్రిషియన్	పి. దామోదరం
బోర్డ్ ఎలక్ట్రిషియన్	టి. కె. వీరాస్వామి
సెట్ సూపర్వైజర్	ఎ. కె. సయ్యద్ అహ్మద్
సెట్ కన్‌స్ట్రక్షన్	ఎం. దేవరాజ్, పి. ఆర్ముగం
పెయింటింగ్	జె. డి. శ్యామ్యూల్
అసిస్టెంట్స్	ఎం. నజారిన్, కె. రత్నం
మోల్డింగ్ అసిస్టెంట్	కె. వీరప్పన్
స్టూడియో ప్రోగ్రాం ఇన్-చార్జి	టి. కె. బాపయ్య
ఫ్లోర్ ఇన్-ఛార్జి	వి. సుబ్బయ్య, ఎ. అబ్దుల్ రషీద్
ప్రాసెసింగ్	గోల్డెన్ లాబ్
స్టూడియో	గోల్డెన్ - వాసూ
ఔట్‌డోర్ యూనిట్	సుజాతా మూవీటోన్


శ్రీ రాధాకృష్ణా ప్రొడక్షన్స్
ప్రతీకారం
కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: M. నాగేశ్వరరావు
STUDIO Roopkala